సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 164 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 02-09-2026

## ఇంత దౌర్జన్యమా?
# పుష్పశ్రీవాణి కన్నీళ్లు



- మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు.
- గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. గిరిజన విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసులు దౌర్జన్యానికి దిగారు.

మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు. గిరిజన మహిళ అని కూడా చూడకుండా చీర లాగి అనుచితంగా ప్రవర్తించారు. మిగతా 2లో

## మూడు పోలవరాలు కట్టేంత మొత్తాన్ని
# పెన్షన్లకు ఖర్చు చేశాం

**మొగల్తూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**

- ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి తిరుగులేదు.. అందుకే ఆ పార్టీ భయపడుతోంది: మొగల్తూరులో చంద్రబాబు
- ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
- స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆగ్రహం
- ఏకగ్రీవాలను ప్రభుత్వమే ప్రోత్సహించిందని వెల్లడి
- కానీ ఏకగ్రీవం అయితే టికెట్ ఇవ్వబోమని గొడ్డలి పార్టీ బెదిరిస్తోందని విమర్శలు
- రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.




రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని, అందుకే 'గొడ్డలి పార్టీ' ఓటమి భయంతో వణికిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు పింఛన్లు మిగతా 2లో

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి



- వెయ్యి రోజుల పాలనలో ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు: మంత్రి పొన్నం
- సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగతా 2లో

# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు!

- యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల (డిప్లొమసీ) ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
- కిర్గిజిస్తాన్‌లో మంగళవారం జరిగిన షాంఘై సహకార ఎసంస్థ శిఖరాగ్ర సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు



యుద్ధభూమిలో ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభించదని అన్ని రకాల యుద్ధాలు, వివాదాలను కేవలం చర్చలు మరియు దౌత్య మార్గాల మిగతా 2లో


# ఇది సాధారణ ఘటన కాదు: ప్రధాని బాలేంద్ర షా

- నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది.
- ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మృతదేహాల నిర్వహణకు సంబంధించిన వివరాలను ప్రధాన మంత్రి బాలేంద్ర షా మీడియాకు వివరించారు.



కఠ్మాండు: నేపాల్‌లోని భోటేకోషి-త్రిశూలి నదుల్లో వరదలు వచ్చి నేటికి ఏడు రోజులు పూర్తయింది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాసం, మిగతా 2లో

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా వంచనే



- రైతులు, నిరుద్యోగులకు ద్రోహం
- ఉద్యోగులు, విద్యార్థుల రోదన
- డిక్లరేషన్ల పేరుతో మోసం

రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకున్న వెయ్యి రోజుల పాలన ప్రజా పాలన కాదని, అది ముమ్మాటికీ ప్రజా వంచన పాలన అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను విస్మరించి రాష్ట్ర ప్రజలను దయనీయ స్థితిలోకి నెట్టారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ఈ రోజుల వెయ్యి పాలన ప్రజలకు ఏమి ఇచ్చిందో పరిశీలిస్తే నేడు తెలంగాణ అత్యంత ఆందోళనకరమైన, మిగతా 2లో

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా
# తీర్చిదిద్దడమే లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కృషి విజయవంతం అవుతుంది**

- హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.
- హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'నాలెడ్జ్ హబ్' (జ్ఞాన కేంద్రం)గా మార్చాలన్న రాష్ట్ర లక్ష్య సాధనలో ఇది ఒక కీలక ముందడుగు అని ముఖ్యమంత్రి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.
- హైదరాబాద్‌లోని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించింది.
- హార్వర్డ్ యూనివర్సిటీ మరియు దాని అనుబంధ విద్యా సంస్థలు కూడా తెలంగాణలో కొన్ని ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను అందించడానికి ఆసక్తి చూపుతున్నాయని ఆయన వెల్లడించారు.



హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. మిగతా 2లో

## చొక్కా పట్టుకుని కొట్టారు..
## విజయసాయిపై సజ్జల దాడి నిజమే



- విజయసాయిరెడ్డిపై సజ్జల దాడి నిజమేనని ధ్రువీకరించిన కోటంరెడ్డి
- మంగళగిరి ప్లీనరీలో స్టేజీ పక్కన ఘటన జరిగిందని వెల్లడి
- చొక్కా పట్టుకుని సజ్జల కొట్టారని సంచలన విషయాల వెల్లడి
- ఈ దాడి గురించి జగన్‌కు తెలిసినా ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారని ఆరోపణ

తనపై భౌతిక దాడి జరిగిందంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలు నిజమేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధ్రువీకరించారు. 2022లో మంగళగిరిలో జరిగిన వైసీపీ ప్లీనరీ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై దాడి చేశారని, ఈ విషయం అధినేత జగన్‌కు తెలిసినా ఆయన ప్రేక్షకపాత్ర వహించారని మిగతా 2లో

## ప్రపంచం తడబడుతున్నా..
# భారత్ దూసుకెళ్తోంది


**తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ 7.8% వృద్ధి**

- వృద్ధి దేశ ఆర్థిక బలానికి నిదర్శనమన్న పవన్
- ప్రపంచ అనిశ్చితిపై భారత్ స్థైర్యం చాటిందని వెల్లడి
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన పవన్ కల్యాణ్
- డిజిటల్ రంగం, మౌలిక వసతుల్లో పురోగతి ఉందని వ్యాఖ్య



భారత్ జీడీపీ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ ఆర్థిక స్థైర్యం, విశ్వాసానికి నిదర్శనమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మిగతా 2లో

## ఫీజు' బకాయిలు తక్షణం విడుదల చేయాలి



- నంది ఎవరో, పంది ఎవరో ప్రజలకు తెలుసు
- అసెంబ్లీని స్తంభింపజేస్తాంద
- ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు ఒక ప్రకటనలో మండిపడ్డారు.

ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెలలు గడుస్తున్నా మిగతా 2లో

## పులివెందులలో జగన్ కు
# ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

**శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటన**

- రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల చేరుకున్న జగన్
- తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన వైసీపీ అధినేత
- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## చదువే పేదరికాన్ని అధిగమించి, జీవితాలను మార్చే శక్తివంతమైన సాధనం

## సాంకేతికతను సద్వినియోగం చేసుకొని జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 01, (సీమకిరణం న్యూస్) :** పదో తరగతి విద్యార్థులు ప్రస్తుత సమయాన్ని ఏమాత్రం వృథా చేయకుండా చదువుపై పూర్తి దృష్టి సారించి, ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు. నందవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికీ సమస్యలు, కష్టాలు ఎదురవుతాయని, వాటికి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. పేదరికం, ఆరోగ్య సమస్యలు, ఇతర ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకున్న వారు అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో సాధించే ఫలితాలు భవిష్యత్ విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసి, ముందుగా తమ కాళ్లపై తాము నిలబడే స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల చదువు ద్వారానే కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో ఆసక్తితో, ప్రణాళికాబద్ధంగా కష్టపడాలని సూచించారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో చదువుతూ రేపటి పనిని నేటికే పూర్తి చేసే అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత స్థానాలకు చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకొని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికత ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జ్ఞానం విద్యార్థులకు అందుబాటులో ఉందని, మొబైల్ ఫోన్లను కేవలం వినోదం కోసమే కాకుండా సందేహాల నివృత్తి, కొత్త విషయాల అధ్యయనం, భాషల అభ్యాసం వంటి విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులను సందేహాలు అడిగి నివృత్తి చేసుకోవడంతో పాటు, డిజిటల్ విద్యా వనరులు, కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. విద్యార్థులు అందరితో స్నేహపూర్వకంగా మెలగాలని, ద్వేషం, ఈర్ష్య, అసూయ వంటి భావాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిరాశ చెందకుండా ధైర్యం, దృఢ సంకల్పంతో వాటిని అధిగమించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ప్రస్తావించిన తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. "మీ జీవితాన్ని మార్చే శక్తి మీలోనే ఉంది. ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణతో కష్టపడి చదివితే మీ భవిష్యత్తుతో పాటు మీ జీవితాలను కూడా మార్చగలుగుతారు" అని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు.మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టి, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇంట్లో తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయాలని ప్రయత్నించినట్లయితే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కాళ్లపై తాము నిలబడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని కలెక్టర్ సూచించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు సంబంధించిన అసెస్మెంట్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, వారి విద్యా ప్రగతి మరియు అభ్యసన స్థాయిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అరుణ దేవి, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, తహశీల్దార్ అబ్దుల్ వహెబ్, ఎంపీడీవో పుల్లయ్య,

# ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా, పర్యవేక్షణ ఉండాలి

### కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 01, (సీమకిరణం న్యూస్):** ఇసుక అక్రమ రవాణాపై నిరంతర నిఘా, పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి డా.ఏ.సిరి గనుల శాఖ డిడి ని ఆదేశించారు. మంగళవారం నందవరం మండలంలోని గంగవరం, జోహరాపురం ఇసుక రీచ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ నుండి బిల్స్ లేకుండా రవాణా జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ప్రతి డిస్పాచ్ను ప్రత్యేకంగా ధృవీకరించాలని, రోజువారీగా జరిగే రవాణాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ గనుల శాఖ డిడి ని ఆదేశించారు.. ఇసుక రీచ్ల నుంచి బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నారన్న ఆరోపణలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, మైనింగ్ శాఖ డిడి నాగిని, తహసిల్దార్ వాహబ్, ఎంపిడిఓ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం బిగ్ న్యూస్.. ట్యాక్సులు మరోసారి పెంపు..




పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతీ 15 రోజులకు ఒకసారి ఎగుమతి సుంకాలపై సమీక్ష నిర్వహిస్తూ ఉంది. వీటిల్లో సవరణలు చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా తాజా సమీక్షలో మరోసారి ట్యాక్సులను పెంచింది. వీటిని విండ్ ఫాల్ ట్యాక్సుగా పిలుస్తారు. పెట్రోల్, డీజిల్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతి ట్యాక్సుల్లో మార్పులు చేసింది. నేటి నుంచి కొత్త సుంకాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. పెట్రోల్ ఎగుమతులపై విండ్ ఫాల్ ట్యాక్సును లీటర్‌కు సున్నా నుంచి రూ. 1.5కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక డీజిల్ ఎగుమతులపై కూడా సుంకాన్ని పెంచింది. డీజిల్ ఎగుమతులపై ఇప్పటివరకు లీటర్‌కు రూ. 24గా ఉండగా.. ఇవాళ రూ. 25కు పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటన జారీ చేసింది. అయితే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌పై సుంకాన్ని స్వల్పంగా తగ్గించారు.

### 15 రోజులకు ఒకసారి సమీక్ష

ఏటీఎఫ్ ఫ్యూయల్‌పై ఎగుమతి సుంకాన్ని రూ. 19కి తగ్గించారు. కేంద్రం ప్రతీ 15 రోజులకు ఒకసారి ఎగుమతి సుంకాల్లో సవరణలు చేస్తూ ఉంటుంది. ఆగస్ట్ 15న జరిపిన సమీక్షలో పెట్రోల్‌పై ఎగుమతి సుంకాన్ని సున్నాకు పరిమితం చేశారు. డీజిల్‌పై రూ. 24, ఏటీఎఫ్‌పై రూ. 19.5గా నిర్ణయించారు. ఇప్పుడు వాటిల్లో సవరణలు చేశారు. పెట్రోల్ ఎగుమతులపై విధించే ట్యాక్స్ అదనపు ఎక్సైజ్ సుంకంగా ఉంటుంది. అయితే డీజిల్‌పై విధించే సుంకంలో రూ. 24 అదనపు ఎక్సైజ్ సుంకంగా ఉండనుండగా.. రూ. 1 రోడ్డు, మౌలిక సదుపాయాల సెస్‌గా విధిస్తారు. ఇక ఏటీఎఫ్‌పై విధించే ట్యాక్స్ పూర్తిగా అదనపు ఎక్సైజ్ సుంకంగానే ఉంటుంది.

### ఈ కంపెనీలపై ప్రభావం

దేశం నుంచి విదేశాలకు ఎగుమతి చేసే పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ ఫ్యూయెల్‌పై ఈ సుంకాలు విధిస్తారు. ఇక్కడ పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి చేసి విదేశాలకు ఎగుమతి చేసే కంపెనీలకు ఇది వర్తిస్తుంది. అంతర్జాతీయ పరిస్థితులు, ముడి చమురు ధరల్లో కదరికలను బట్టి ఈ ట్యాక్సుల్లో మార్పులు చేస్తూ ఉంటారు. పశ్చిమాసియాలో సంక్షోభం క్రమంలో దేశీయంగా ఇంధన లభ్యతను పెంచేందుకు మార్చి 27,2026 నుంచి ఎగుమతి సుంకాలను కేంద్రం విధిస్తోంది. తాజా సమీక్షలో పెట్రోల్ ఎగుమతులపై సుంకాన్ని పెంచగా.. డీజిల్‌పై లీటర్‌కు రూ. 1 పెంచగా.. ఏటీఎఫ్‌పై లీటర్‌కు 50 పైసలు తగ్గించింది,

# కొత్తగా అకౌంట్ తెరవాలంటే రూ.200 కట్టాల్సిందే.. కేంద్రం కొత్త రూల్స్.. అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..



కేంద్ర ప్రభుత్వం నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కీలక మార్పులు చేసింది. ఇక నుంచి అకౌంట్ తెరిచేందుకు ఛార్జీలు వసూలు చేయనున్నారు. కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసేందుకు వీటిని వసూలు చేస్తారు. అయితే ఒకేసారి వీటిని తీసుకోరు. విడతల వారీగా వీటిని కట్ చేసుకుంటారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త నిబంధనలను తీసుకురానుంది. అంతేకాకుండా ఈ పథకంలో చేరేవారి నుంచి ఛార్జీలను వసూలు చేయనున్నారు. ఈ అకౌంట్ ఓపెన్ చేసేందుకు ఒక్కో పీఆర్ఏఎన్‌పై రూ. 200 వన్ టైమ్ ఛార్జీ వసూలు చేయనున్నారు. అక్టోబర్ 1 నుంచి ఈకొత్త ఛార్జీలు అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే రూ. 200 రుసుంను ఒకేసారి వసూలు చేయరు. ప్రతీ త్రైమాసికానికి రూ. 50 చొప్పున వసూలు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. యూనిట్లను రద్దు చేసి వీటిని వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. అలాగే ఎన్‌పీఎస్ పథకాలను ఈక్విటీ పెట్టుబడుల ఆధారంగా నాలుగు కేటగిరీలుగా విభజించారు. ఇక నుంచి 80 శాతం నుంచి 100 శాతం ఈక్విటీ ఉన్న పథకాలను కేటగిరీలో ఏ-గా వర్గీకరించనుండగా.. వీటిని హైరిస్క్ పరిగణిస్తారు. ఇక 60 నుంచి 80 శాతం ఈక్విటీ పెట్టుబడులు ఉంటే కేటగిరీ-బిగా పిలుస్తారు. వీటిని హైరిస్క్ ఉన్న హైగ్రోత్ పథకాలుగా పిలుస్తారు. ఇక 35 నుంచి 60 శాతం ఈక్విటీ పెట్టుబడులు ఉన్నవాటిని కేటగిరీ సీగా పరిగణించనుండగా.. వీటిని బ్యాలెన్స్‌డ్ రిస్క్‌గా చెబుతారు. అలాగే 10 నుంచి 35 శాతం ఈక్విటీ పెట్టుబడులు ఉంటే కేటగిరీ డీలో ఉంటాయి. వీటిని తక్కువ రిస్క్ ఉన్నవాటిగా పరిగణిస్తారు. ఇక 0 నుంచి 10 శాతం వరకు ఈక్విటీ పెట్టుబడులు ఉన్నవాటిని కేటగిరీ ఈలో చేరుస్తారు. వీటిని రుణ ఆధారిత పథకాలుగా గుర్తిస్తారు. అయితే ఒక పథం రెండు కేటగిరీల్లో ఉండేలా ఎంచుకోవడానికి వీలుండదు. ఏదో ఒక కేటగిరీలో మాత్రమే ఉండేలా కొత్త రూల్స్ తీసుకొచ్చారు. ఇక నుంచి పెట్టుబడిదారులు రిస్క్ చేసే స్వభావాన్ని బట్టి ఏ పథకంలో ఉండాలనేది నిర్ణయించుకోవచ్చు. తమ రిస్క్ స్థాయికి తగ్గట్లు పథకాన్ని ఎంచుకోవచ్చు. పెన్షన్ నియంత్రణ సంస్థ పీఎఫ్ఆర్‌డీఏ ఈ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటికి సంబంధించి ఆగస్ట్ 28వ తేదీన సర్క్యూలర్ జారీ చేసింది. వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తాయని సర్క్యూలర్‌లో స్పష్టంగా పేర్కొంది. ఈ కొత్త వర్గీకరణ వల్ల రిస్క్, రాబడి, ఛార్జీలు స్పష్టంగా కనిపించనున్నాయి. నేషనల్ పెన్షన్ సిస్టమ్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పథకంగా చెప్పవచ్చు. ఇది ఒక స్వచ్ఛంద, దీర్ఘకాలిక పదవీ విరమణ పొదుపు పథకంగా పిలుస్తారు. ఇందులో స్వచ్ఛంధంగా ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. 18 నుంచి 85 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఇందులో చేరవచ్చు.

# అబ్బా సాయిరాం.. ఒక్క రోజులోనే 10వేలు డైన్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు!

పసిడి ప్రియులకు ఇదో గుడ్‌న్యూస్.. ఎందుకంటే బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. కేవలం ఒకే రోజులో 24 క్యారట్ల బంగారం ధర రూ. 2వేలకుపైగా తగ్గగా, కేజీ వెండి ధర ఏకంగా రూ. 10వేల వరకు దిగొచ్చింది. కాబట్టి ప్రస్తుతం హైదరాబాద్ సహా దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం కొనే వారికి ఇదో గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే గత కొన్ని రోజులుగా బ్రేకుల్లేని బండిలా దూసుకుపోతున్న బంగారం ధరలకు సడెన్ బ్రేక్ పడింది. రెండ్రోజుల నుంచి బంగారం ధరలు వరుసగా తగ్గుముఖం పట్టాయి. ఒకనానొక సమయంలో రికార్డు స్థాయి. రూ. 1.60లక్షలకు చేరిన బంగారం ధరలు ఇప్పుడు భారీగా తగ్గాయి. మంగళవారం ఒక్కరోజే తులం బంగారంపై రూ. 2వేలకుపైగా దిగొచ్చాయి. ఈ భారీ హెచ్చు తగ్గుల తర్వాత దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,54,090 వద్ద ట్రేడవుతుండగా ఉదయం ఈ ధర రూ. 1,54,090గా ఉంది. అటు వెండి కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. మంగళవారం ఒక్కరోజే అటు వెండి ధర కూడా భారీగా రూ. 10వేల వరకు తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 2,50,000 వద్ద ట్రేడవుతుండగా ఉదయం 10 గంటలకు ఈ ధర రూ. 2,59,900 గా ఉంది. కాబట్టి తెలుగు రాష్ట్రాల సహా దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

### దేశంలోని ప్రధాన నగారల్లో బంగారం, ధరలు

హైదరాబాద్ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,090 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,250 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,240 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,400 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,090 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,250వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,640 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,750 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,090 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,250వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,090 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,250వద్ద కొనసాగుతోంది. గత వారం రోజులు భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరిన బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లను మరింత కాలం పెంచవచ్చనే సంకేతాలు వెలువడటమేనని విశ్లేషకులు అంటున్నారు. కాబట్టి ఈ అంతర్జాతీయ ప్రభావాల కారణంగా బంగారం ధరల్లో ఎప్పుడైనా మార్పులు రావచ్చు. అందుకే మీరు కొనే ముందు ఒకసారి మీ సమీపంలోని షాప్‌లకు వెళ్లి ధరలు తెలుసుకోవడం మంచింది.

# వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ కొండంత అండ







**డోన్ టౌన్, సెప్టెంబర్ 01,(సీమ కిరణం న్యూస్):** మంగళవారం పట్టణంలోని 15 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వెయ్యి రూపాయలు పెంచేందుకు వైసీపీ అధినేత జగన్ ప్రభుత్వంకు ఇదేళ్ళు పట్టిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన వెయ్యి రూపాయల ప్రకారం మూడు నెలల మూడు వేలు, పెంచిన నాలుగు వేలు, మొత్తం రూ. 7 వేలు అర్హులైన వారికి పంపిణీ చేశారని, దివ్యాంగుల మూడు వేల పెన్షన్ రెట్టింపు చేసి నెలకు ఆరువేల రూపాయలు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన బాధితులకు నెలకు రూ. 10 వేలు ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి ఇస్తుంది మా మంచి కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే కోట్ల అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేసి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నాననీ, పేద, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా కృషి చేయడం మా ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే కోట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, వలసల రామకృష్ణ , హరికిషన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు టి.ఈ. రాఘవేంద్ర గౌడ్ , సచివాలసిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, సెప్టెంబర్ 01,(సీమ కిరణం న్యూస్):** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పద కుటుంబాలకు ఆర్థిక పరచగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని చిగురుమాంపేట ఏర్పాటు చేసిన రేషన్ షాపును మంగళవారం కోట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అంటి అధికారి ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. కార్డు దారులకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. ఎటువంటి అవకతవకలు లేకుండ ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలంలో సీఈఓ జెడ్పీ సుధాకర్ రెడ్డి,విస్తృత పర్యటన





**వెల్దుర్తి, సెప్టెంబర్ 01, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి గ్రామపంచాయతీ, మండల పరిధిలో కర్నూలు జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి. విస్తృతంగా పర్యటించి పలు అంశాలపై సమీక్ష, తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలోని పరిపాలనా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను తనిఖీ చేసి నిర్వహణ, పారిశుద్ధ్య ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో బిన్ బ్యాగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామస్తులతో మాట్లాడి, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, పారిశుద్ధ్యాన్ని కాపాడుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలి

### కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి








**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 01, (సీమకిరణం న్యూస్) :** అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలను పరిశీలించారు. అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది, సరిపడేంతగా పెడుతున్నారా, ప్రతిరోజూ సమయానికి క్యాంటీన్‌ను తెరుస్తున్నారా, క్యాంటీన్‌లో పరిశుభ్రత, నిర్వహణ ఎలా ఉందని ఆరా తీశారు. భోజనం చాలా రుచిగా ఉంటుందని, సరిపడేంత పెడుతున్నారని, సమయానికి అన్న క్యాంటీన్ తెరుస్తున్నారని, అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతున్నారని భోజనం చేస్తున్న ప్రజలు కలెక్టర్ కి వివరించారు. అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డీవో అరుణ దేవి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బంపర్ ఆఫర్.. తక్కువ వడ్డీకే

# రూ.30 లక్షల హోమ్ లోన్.. సహా లిస్ట్‌లో ఉన్న బ్యాంకులివే!




మీరు హోమ్ లోన్ తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే మీకో మంచి అవకాశం అందుబాటులో ఉంది. తక్కువ వడ్డీకే రూ.30 లక్షల వరకు గృహ రుణాలు అందిస్తున్నాయి ప్రముఖ బ్యాంకులు. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా దిగ్గజ బ్యాంకులున్నాయి. మరి ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో ఓసారి తెలుసుకుందాం.ప్రస్తుత రోజుల్లో సొంతింటి కలను నెరవేర్చుకోవడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అందుకే చాలా మంది బ్యాంకుల్లో గృహ రుణం తీసుకుంటున్నారు. అయితే, హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందే పూర్తి ప్రక్రియ గురించి తెలుసుకోవాలి. ఎందుకంటే హోమ్ లోన్ అంటే ఒక దీర్ఘకాలిక బాధ్యత అని గుర్తుంచుకోవాలి. 20, 30 సంవత్సరాల పాటు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే తక్కువ వడ్డీకే లోన్స్ ఇస్తున్న బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం ద్వారా ఈఎంఐల భారం కాస్తయినా తగ్గించుకోవచ్చు.కొన్ని బ్యాంకులు ఫ్లోటింగ్ రేట్ వడ్డీ ఆఫర్ చేస్తుంటాయి. ఈ రుణాల వడ్డీ రేటు అనేది బ్యాంకుల బెంచ్‌మార్క్ రేటుతో లింక్ అయి ఉంటుంది. బెంచ్‌మార్క్ రేటులో ఏదైనా మార్పు జరిగినప్పుడు మీ వడ్డీ రేటులోనూ మార్పు ఉంటుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ రేట్ ఆఫ్ వడ్డీతోనూ లోన్స్ తీసుకోవచ్చు. మీ టెన్యూర్ మొత్తం స్థిరమైన వడ్డీ రేటు కొనసాగుతుంది. మరోకటి హైబ్రిడ్ లోన్స్ ఉంటాయి. వీటికి ఫిక్స్‌డ్ వడ్డీ రేటు, ఫ్లోటింగ్ వడ్డీ రేటు రెండింటి కాంబినేషన్ ఉంటుంది. అయితే మనం ఎంచుకునే ఆప్షన్ లో ఉండే ప్రయోజనాలు, నష్టాలను అంచనా వేయాలి. అలాగే హోమ్ లోన్ అర్హత అనేది మీకు వచ్చే ఆదాయం, తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని బట్టి ఉంటుంది. అలాగే మీకు లోన్ మంజూరయ్యే నాటికి ఉన్న రేటు స్టేట్

| బ్యాంకు పేరు | రూ.30 లక్షల వరకు లోన్‌పై వడ్డీ రేట్లు(శాతాల్లో) |
|---|---|
| బ్యాంక్ ఆఫ్ బరోడా | 9.15-10.65 |
| యూనియన్ బ్యాంక ఆఫ్ ఇండియా | 8.35-10.75 |
| పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 8.45-10.25 |
| బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8.40-10.85 |
| కెనరా బ్యాంక్ | 8.50-11.25 |
| యూకో బ్యాంక్ | 8.45-10.30 |
| బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 8.35- 11.15 |
| పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ | 8.50-10 |
| ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | 8.40-10.60 |
| సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8.45-9.80 |
| కోటక్ మహీంద్రా బ్యాంక్ | 8.70 నుంచి మొదలు |
| ఐసీఐసీఐ బ్యాంక్ | 8.75 నుంచి |
| యాక్సిస్ బ్యాంక్ | 8.75-13.30 |
| సౌత్ ఇండియన్ బ్యాంక్ | 8.70-11.70 |
| ఫెడరల్ బ్యాంక్ | 8.80 శాతం నుంచి |
| హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ | 8.75 |
| ఆర్‌బీఎల్ బ్యాంక్ | 8.90 శాతం నుంచి |
| ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50-10.35 |
| బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50 |
| పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50-14.50 |

బండ తిరుపతి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ రోజూ బిజినెస్ రంగానికి సంబంధించిన వార్తలు రాస్తుంటారు. పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, బంగారం వెండి ధరలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందిస్తుంటారు.

# డ్రైవింగ్ లైసెన్స్ పై కేంద్రం కొత్త రూల్స్



ఈ మధ్య కాలంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా వాహనాలను నడపాలని అధికారులు ఎన్ని సూచనలు చేసినా వాటిని పట్టించుకోకుండా అతివేగంతో ప్రయాణించి ప్రమాదాలకు కారణం అవుతున్నారు .దేశవ్యాప్తంగా నిత్యం వందలాది మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలను కోల్పోతున్నారు.ఈ తరుణంలోనే కేంద్రం ఓ సరికొత్త రూల్ తీసుకొచ్చింది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ కోసం ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరమే లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందినటువంటి డ్రైవింగ్ స్కూల్ లో లో ఈ ప్రక్రియను అంతా పూర్తి చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడు టెస్ట్ లో ఉత్తీర్ణత సాధిస్తే.. స్కూళ్లు వారికి ధ్రువపత్రం అందజేస్తాయి. అయితే వాటితో పాటు ఆర్టీవో కార్యాలయంలో కూడా దరఖాస్తు చేసుకోవాలి. ఇటీవలే కేంద్రం విడుదల చేసిన ఈ మార్గదర్శకాలు జూన్ 01 నుంచి అమలులోకి రానున్నాయి.

## దిగ్గజ బ్యాంక్ బంపరాఫర్.. సేవింగ్స్ అకౌంట్, పై అత్యధిక వడ్డీ.. రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసా?




దాదాపు అన్ని బ్యాంకులు ప్రతి నెలా సేవింగ్స్ అకౌంట్ ఇంకా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరిస్తుంటాయి. వడ్డీ రేట్లు పెంచొచ్చు లేదా తగ్గించొచ్చు. లేదా స్థిరంగా కూడా ఉంచొచ్చు. రూ. 2 కోట్లకు లోబడిన లపై కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 2024, మే 22 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ వివరాల్ని చూద్దాం.హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ ఎన్నిసార్లు గెలిచారు? ఆసక్తికర వివరాలుడీల్స్ చూడండిహైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ ఎన్నిసార్లు గెలిచారు? ఆసక్తికర వివరాలుఅమెజాన్ అప్లయన్సెస్ అప్‌గ్రేడ్ డేస్, నేడే చివరి రోజు ఎ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు వాషింగ్ మెషీన్స్‌పై 55% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్ అప్లయన్సెస్ అప్‌గ్రేడ్ డేస్, నేడే చివరి రోజు ఎ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు %ఽ% వాషింగ్ మెషీన్స్‌పై 55% వరకు తగ్గింపుప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలాడీల్స్ చూడండిప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలాప్రైవేట్ సెక్టార్‌కు చెందిన దిగ్గజ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ చేసే డిపాజిట్లపై ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఈ కొత్త వడ్డీ రేట్లు మే 22నే అమల్లోకి వచ్చాయి. కొత్త వడ్డీ రేట్ల ప్రకారం.. ఇప్పుడు జనరల్ కస్టమర్లకు అత్యధికంగా డిపాజిట్లపై 8 శాతం వడ్డీ వస్తుండగా.. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్లు అదనంగా 55 బేసిస్ పాయింట్లు అంటే 8.55 శాతం వడ్డీ పొందుతున్నారు. ఇది 19 నెలల నుంచి 20 నెలల డిపాజిట్లపై వర్తిస్తుంది. ఇక సేవింగ్స్ అకౌంట్ల విషయానికి వస్తే అత్యధికంగా ఈ బ్యాంకు 8 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇలా..7-45 రోజుల ఎఫ్‌డీపై సాధారణ ప్రజలకు 3.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 4.25

# పాలస్తీనాను దేశంగా గుర్తించిన ఐర్లాండ్, నార్వే, స్పెయిన్.. ఇజ్రాయిల్ కీలక నిర్ణయం

ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా పాలస్తీనాకు మద్దతుగా పాశ్చాత్య దేశాలు కీలక ఎత్తుగడను తీసుకున్నాయి. ఇప్పటికే అమెరికా, ఇతర యూరప్ దేశాల్లో పాలస్తీనాకు మద్దతుగా విద్యార్థులు పలు యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉంటే, తాజాగా ఐర్లాండ్, నార్వే,స్పెయిన్ దేశాలు పాలస్తానాను అధికారికంగా ఒక దేశంగా గుర్తించాయి. గాజాలో ఇజ్రాయిల్-హమాస్ మిలిటెంట్లకు తీవ్రంగా యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ నిర్ణయంపై ఇజ్రాయిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఐర్లాండ్, నార్వేల్లోని తన రాయబారుల్ని వెంటనే వెనక్కి రావల్సిందిగా ఆదేశించింది.ఉమామహేశ్వర్ ఏసీబీ కేసులో కొత్త ట్విస్ట్.. పోలీసులతోనే బినామీ వ్యాపారాలుబుధవారం ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ మాట్లాడుతూ..” నేను ఐర్లాండ్, నార్వేలకు స్పష్టమైన, నిస్సందేహమైన సందేశాన్ని పంపుతున్నాను. ఇజ్రాయిల్ తన సార్వభౌమత్వాన్ని బలహీనపరిచే, దాని భద్రతకు అపాయం కలిగించే వారి పట్ల మౌనంగా ఉండదు” అని అన్నారు. పాలస్తానాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తూ ఆ దేశాలు తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ఐర్లాండ్, నార్వేలోని ఇజ్రాయిల్



రాయబారుల్ని తక్షణమే రీకాల్ చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. ఇదిలా ఉంటే స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ మాట్లాడుతూ మే 28 నుంచి తమ దేశం కూడా పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించిందన్నారు, అయితే దీనిపై స్పెయిన్‌కి ఇజ్రాయిల్ వార్నింగ్ ఇచ్చింది.“ఐరిష్- నార్వేజియన్ మూర?త్వం మమ్మల్ని నిరోధించలేదు. మా లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నాము. మా పౌరుల భద్రతను పునరుద్ధరించడం, హమాస్‌ని కూల్చివేయడం, బందీలను ఇంటికి తీసుకురావడం మా లక్ష్యం, వీటి కంటే న్యాయమైన కారణాలు లేవు” అని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి అన్నారు. అయితే, మధ్యప్రాచ్యంలో శాంతికి తమ నిర్ణయం దోహదపడుతుందని పాలస్తీనాను దేశంగా గుర్తించిన నార్వే, ఐర్లాండ్, స్పెయిన్ దేశాలు చెబుతున్నాయి. మరోవైపు యూరోపియన్ యూనియన్ దేశాలు స్లోవేకియా, మల్టాలు కూడా శాశ్వత శాంతి కోసం రెండు-దేశాల పరిష్కారం అవసమని చెప్పింది. ఐక్యరాజ్యసమితిలోని 193 సభ్యదేశాలలో మొత్తం 143 పాలస్తీనా దేశాన్ని గుర్తించాయి. పాలస్తీనా రాజ్యాన్ని అధికారికంగా గుర్తించని దేశాలలో మరియు న్నాయి.

# ఖగోళంలో ఏం జరుగుతోంది వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది

9 ఎ ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి%ొా% చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ%ొా% ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండవచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా%ొా% దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి.అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్‌షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు.సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు.వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ %శ% అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది.తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్ట్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు.ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించిందిప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి.

**1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు.**

**2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది.**

**3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో .**



4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట.వలయంలో కలవరంసౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్‌నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు.ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం.ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా.భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ %ూఖ% లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800 ల దూరంలో ఉందని అంటున్నారు.భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం కప్పబడి ఉందని ఊహిస్తున్నారు.అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ%ొా% ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు.హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది.చిలీలో వేరా రూబిన్ నక్షత్రశాల భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు.ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే%ొా% వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారుతక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నదిగ్రహరాజు సూర్యుడువేద వాఙ్మయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి.ముందే కనుగొన్న భారతీయుడు?నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం.పాపం ప్లూటోనెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ%ొా% దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే%ొా% కైపర్ బెల్టులోని సెడ్‌నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది!రోచ్ లిమిట్‌రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దంటే%ొా% పెద్ద వస్తువు వ్యాసార్థంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు.ఉన్నట్టా లేనట్టా!ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలకు%ొా% అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటే%ొా% కైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు.కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు.వలయాకారంలో ఎన్నో వస్తువులు ప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు.కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే అంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు.కోజొయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే%ొా% కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు.ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం!ప్లానెట్ 10 కూడా ఉంటుందా!ప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణం ఆ గ్రహమే అంటున్నారు.సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాలఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు.మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com